ఖాతాదారుల శ్రేయస్సే లక్ష్యం : యూబీఐ జీఎం

ఔట్‌రీచ్ కార్యక్రమంలో మాట్లాడుతున్న బ్యాంకు అధికారులు

రఘునాథపాలెం, మార్చి 6: ఖాతాదారుల శ్రేయస్సు కోసమే తమ బ్యాంకు పనిచేస్తోందని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (యూబీఐ) ఖమ్మం జీఎం కేఎస్‌డీ శివ వరప్రసాద్ పేర్కొన్నారు. ఖమ్మంలోని పార్క్ కన్వెన్షన్ హాల్లో ఎంఎస్ఎంఈ ఔట్‌రీచ్ శిబిరాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్హులైన ఖాతాదారులకు ఎంఎస్ఎం ఈ రుణాల మంజూరు పత్రాలను అందజేశారు. ముఖ్య అతిథి శివ వరప్రసాద్ మాట్లాడుతూ.. తమ బ్యాంకు ద్వారా ఖాతాదారులకు అన్ని రుణాలనూ ఆన్‌లైన్ పద్ధతిలో అందిస్తున్నామని అన్నారు. అనంతరం ఖమ్మం రీజియన్ హెడ్ డీజీఎం హన్మంతరెడ్డి మాట్లాడుతూ.. తమ బ్యాంకు ఆధ్వర్యంలో నారీశక్తి పథకం కింద మహిళలకు రుణాలను అందజేస్తున్నామని, వారిలో చైతన్యం తెచ్చేందుకు అనేక అవగాహన కార్యక్రమాలను చేపడుతున్నామని వివరించారు. రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బొమ్మా రాజేశ్వరరావు, చాంబర్ ఆఫ్ కామర్స అధ్యక్షుడు చిన్ని కృష్ణారావు, సుధాకర్ పైప్స్ ఎండీ మీలా రవి శంకర్, బ్యాంకు ఏజీఎంలు సర్వేశ్, సుధాకర్, మేనేజర్లు పాల్గొన్నారు.

బొడ్రాయి, ముత్యాలమ్మ ప్రతిష్ఠ

బొడ్రాయి వద్ద పూజలు చేస్తున్న జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్‌రాజు

మధిర, మార్చి 6: మండలంలోని ప్రొద్దుటూరు గ్రామంలో బొడ్రాయి, ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం గురువారం జరిగింది. వేదపండితులచే నిర్వహించిన పూజల అనంతరం విగ్రహ ప్రతిష్ఠ చేశారు. భక్తులు బొడ్రాయి, ముత్యాలమ్మను దర్శించుకొని మొక్కులు చెల్లించారు. జడ్పీ మాజీచైర్మన్ లింగాల కమల్‌రాజు హాజరై పూజలు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ చింతకాని మండల అధ్యక్ష, కార్యదర్శులు పెంట్యాల పుల్లయ్య, బొడ్డు వెంకటరామారావు, మాజీ వైస్ఎంపీపీ గురజాల హనుమంతరావు, వేమూరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సీఎస్‌సీలతో విస్తృత సేవలు: డీఆర్‌వో

మామిళ్లగూడెం, మార్చి 6: కామన్ సర్వీస్ సెంటర్ల (సీఎస్‌సీ)తో ప్రజలకు విస్తృత సేవలు అందించాలని డీఆర్‌వో పద్మశ్రీ సూచించారు. కలెక్టరేట్‌లో ఏర్పాటుచేసిన కామన్ సర్వీస్ సెంటర్స్ వర్క్‌షాప్‌ను గురువారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. అభివృద్ధిని గ్రామస్థాయిలోకి తీసుకెళ్లేందుకు గ్రామాల్లో డిజిటల్ సేవలు మెరుగుపరచడానికి; ఆర్థిక ప్రగతి, ఈ-గవర్నెన్స్ అందించేందుకు కామన్ సర్వీస్ సెంటర్ సర్వీస్ సెంటర్లు ఏర్పాటుచేస్తున్నట్లు చెప్పారు. దేశంలోని 10 జిల్లాలు పైలట్ ప్రాజెక్టు కింద ఎంపికయ్యాయని, అందులో ఖమ్మం జిల్లా కూడా ఉందని అన్నారు. జిల్లాలోని 589 గ్రామ పంచాయతీల్లో ఇప్పటికే 434 కామన్ సర్వీస్ సెంటర్లు ఏర్పాటు చేసి డిజిటల్ సేవలు అందిస్తున్నామని తెలిపారు. మిగిలిన 155 గ్రామాల్లో ఇందిరా మహిళాశక్తి పథకం ద్వారా మహిళా సంఘాలతో కామన్ సర్వీస్ సెంటర్ల ఏర్పాటుకు ప్రణాళికలు తయారు చేశామన్నారు. ఇప్పటికే 68 మందిని గుర్తించామని, మగిలిన సెంటర్లకు ఎంపిక ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. డీఆర్‌డీవో సన్యాసయ్య, ఎస్‌పీవీ అండ్ హెడ్ జీ2సీ డాక్టర్ విఘ్నేశ్ స్వర్ణ మోహన్, జడ్పీ సీఈవో దీక్షారైనా, ఇతర అధికారులు లింగస్వామి, శ్రీనివాసరెడ్డి, నూరుద్దీన్, సునీల్‌రెడ్డి, సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఐవీ పై కళారూపాల ద్వారా అవగాహన

బోనకల్లు, మార్చి 6: ద్వారా మండల కేంద్రంలో గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, వైఆర్‌జీ కేర్ లింక్ వర్కర్ స్కీం ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద పోలూరు రాము కళాబృందం, ప్రేమ్‌కుమారి బృందాలచే హెచ్ఐవీ, క్షయవ్యాధులపై కళారూపాల పల్లెసుద్దులు ప్రదర్శించారు. రక్తదాన విశిష్టత, సుఖవ్యాధులు ఎలా ఉంటాయి? వాటి లక్షణాలు, ఏఆర్‌పీ మందులు, వాటి ప్రాధాన్యతను వివరించారు. కార్యక్రంలో బోనకల్లు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్రవంతి, వైఆర్‌కే కేర్ లింక్ వర్కర్ వెంకటేశ్వర్లు, కళాకారులు పోలూరి రాము, ప్రేమ్‌కుమార్, పల్లెసుద్దుల శ్రీను, మరాటి సత్యనారాయణ పాల్గొన్నారు.

పుల్లయ్యకు నివాళి

మధిర, మార్చి 6: మండలంలోని మహదేవపురం గ్రామ బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు సాలె నాగరాజు తండ్రి పుల్లయ్య ఇటీవల మృతిచెందారు. విషయం తెలుసుకున్న జడ్పీమాజీ చైర్మన్ లింగాల కమల్‌రాజు గురువారం మహదేవపురం గ్రామానికెళ్లి పుల్లయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు సంతాప, సానుభూతి వ్యక్తం చేశారు. నివాళి అర్పించిన వారిలో నాయకులు మొండితోక జయాకర్, రంగిశెట్టి కోటేశ్వరరావు, చిత్తారు నాగేశ్వరరావు, బొగ్గుల భాస్కర్‌రెడ్డి, కటికల సత్యనారాయణరెడ్డి, తదితరులు ఉన్నారు.

గీత కార్మికుడిని కాపాడిన 'కాటమయ్య కిట్టు'

బోనకల్లు, మార్చి 6:ప్రమాదవశాత్తూ తాటి చెట్టు పైనుంచి వేళాడుతున్న ఓ కల్లుగీత కార్మికుడిని కాటమయ్య రక్షణ కిట్టు కాపాడింది. ఈ ఘటన బోనకల్లు మండలం రావినూతల గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. అదే గ్రామానికి చెందిన బంధం పెద్ద గోవిందు కల్లుగీత కార్మికుడిగా జీవిస్తున్నాడు. రోజు మాదిరిగానే పెద్దగోవిందు కలుల గీసేందుకు తాటిచెట్టుపైకి ఎక్కాడు. ఆ సమయంలో కళ్లు తిరిగినట్లు అనిపించేసరికి కాళ్లకు ఉన్న గుది జారిపోయింది. దీంతో తాటిచెట్టు పైనుంచి కింద పడే సమయంలో కాటమయ్య రక్షణ కిట్టు కాపాడింది. మోకుకు ఉన్న రక్షణ కిట్టు ఆధారంగా తాటిచెట్టు పైనుంచి వేలాడుతూ కేకలు వేశాడు. ఆ దృశ్యాన్ని గమనించిన స్థానిక రైతులు.. వెంటనే అక్కడకు చేరుకున్నారు. వెంటనే హైడ్రాలిక్ ట్రక్కును తీసుకొచ్చారు. దాని మీదుగా నిచ్చెన వేయడంతో అతడు సురక్షితంగా కిందకు దిగి వచ్చాడు.

'పాలేరు' నీటికి స్వల్ప విరామం

ఆయకట్టుకు నీటి సరఫరా నిలిపివేత

కూసుమంచి, మార్చి 6: పాలేరు రిజర్వాయర్ నుంచి జిల్లాకు నీరు అందించే ప్రధాన కాలువ నీటి విడుదలను ఇరిగేషన్ అధికారులు గురువారం నిలిపివేశారు. పాలేరు నీటి మట్టం 16 అడుగులకు తగ్గడంతో వచ్చే వేసవితోపాటు ప్రస్తుతం ఉన్న పంటలకు నీరు ఇవ్వాలంటే నీటిమట్టం పెంచాల్సి ఉంది. కాబట్టి ఒక్కరోజుపాటు పాలేరు నుంచి నీటి విడుదలను నిలిపివేశారు. ప్రస్తుతం పాలేరుకు సాగర్ నుంచి 5,800 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. చాలన్ రైతుల కోసం 200 క్యూసెక్కులు, మిషన్ భగీరథ తాగునీటి కోసం 135 క్యూసెక్కులు, భక్తరామదాసు ఎత్తిపోతల కోసం 275 క్యూసెక్కుల వదులుతున్నారు. నీటి విడుదల నిలిపివేసిన తరువాత పాలేరులో రోజుకు 2.5 అడుగుల నీటిమట్టం పెరిగే అవకాశం ఉంది. పాలేరు నీటిమట్టాన్ని 19 అడుగుల నుంచి 20 అడుగుల మేర పెంచే యోచేందుకు ఇరిగేషన్ అధికారులు నిర్ణయించారు. యాసంగి పంటలు చేతికి అందుతున్న సమయంతోపాటు నిరుటి తీవ్ర నీటి ఇబ్బందిని అధికారులు పరిగణనలోకి తీసుకున్నారు. ప్రస్తుతం నీటిమట్టాన్ని పెంచితే తప్ప తాగునీటిని, సాగునీటిని ఇవ్వలేమనే ఆలోచనతో నీటిని నిలిపివేశారు. శుక్రవారం రాత్రి వరకు పాలేరు 18 అడుగులకు పెరిగే అవకాశం ఉంది.

విద్యుత్ మీటర్లకు కెపాసిటర్లు అమర్చుకోవాలి

విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాసచారి

శ్రీనివాసచారికి మొక్కను అందజేస్తున్న విద్యుత్ అధికారులు, సిబ్బంది, పాలంబాటలో మాట్లాడుతున్న ఎస్ఈ

మధిర, మార్చి 6: రైతులు తమ పొలాలకు ఉపయోగించుకునే విద్యుత్ మోటార్లకు కెపాసిటర్లు తప్పనిసరిగా అమర్చుకోవాలని విద్యుత్ శాఖ ఎస్ఈ ఇరుగుర్తి శ్రీనివాసచారి సూచించారు. గురువారం విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో మండలంలోని ఇల్లూరు, దేశినేనిపాలెం గ్రామాల్లోని జరిగిన పొలంబాట కార్యక్రమానికి హాజరయ్యారు. రైతులనుద్దేశించి మాట్లాడుతూ మోటర్లకు కెపాసిటర్లు ఏర్పాటుతో విద్యుత్ ట్రాన్స్‌ఫారాలు తరచూ అంతరాయాలకు గురికాకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా అవుతుందన్నారు. రైతులు పొలాల్లో కిందకు కరెంట్ తీగలు ఉన్నా, సర్వీస్ వైర్లు తెగిపడినా గుర్తించాలని సూచించారు. కార్యక్రమంలో మధిర సబ్‌డివిజన్ ఏడీఈ ఎం.అనురాధ, వైరా డివిజన్ డీఈ బండి శ్రీనివాసరావు, వైరా సబ్‌డివిజన్ ఏడీఈ పీ.కిరణ్‌కుమార్, మధిర పట్టణ, రూరల్ ఏఈలు ఎస్.అనిల్‌కుమార్, ఎస్.మైథిలి, ఎర్రుపాలెం, మామునూరు సెక్షన్ల ఏఈలు జీ.అనూష, జీ.గణేశ్, విద్యుత్ శాఖ రెవెన్యూ ఆఫీసర్ ఏఎవో కే.రాజేశ్వరి, జేఈవో డీ.వినయ్, మధిర పట్టణ ఫోర్‌మెన్లు వీ.రఘు, సీహెచ్.శ్రీధర్, లైన్ ఇన్‌స్పెక్టర్ మాధవరెడ్డి, అసిస్టెంట్ లైన్‌మెన్ ఎ.రాజులతో పాటు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వేసవిలో నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలి

మధిర, మార్చి 6: వేసవిలో విద్యుత్ వినియోగం పెరుగుతుందని, నిరంతరం విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని విద్యుత్ ఎస్ఈ ఇనుగుర్తి శ్రీనివాసచారి సిబ్బందికి సూచించారు. గురువారం ఎస్ఈ బాధ్యతలు చేపట్టి తొలిసారిగా మధిర సబ్‌డివిజన్‌కు ఆయన వచ్చారు. తొలుత ఆయనకు అధికారులు, సిబ్బంది పచ్చనిమొక్క ఇచ్చి స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ మధిర డివిజన్ పరిధిలో ఎక్కడైనా విద్యుత్ అంతరాయం ఉంటే వెంటనే మరమ్మతులు చేసి విద్యుత్ సరఫరా చేయాలన్నారు.

మహాధర్నాకు ప్రజలు కదిలిరావాలి

వైరాటౌన్, మార్చి 6: ఎన్నికల ముందు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కోసం సీపీఎం ఆధ్వర్యంలో ఈ నెల 20న ఏన్కూరు మండల కేంద్రంలో భారీ ప్రదర్శన, తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున నమహా ధర్నాకు ప్రజలందరూ పాలొనా వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం పిలుపునిచ్చారు. గురువారం జరిగిన ఆ పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర సీనియర్ నాయకుడు కాసాని ఐలయ్య సంస్మరణ సభ ఈ నెల 9న సుజాతనగర్‌లో జరుగుతుందని తెలిపారు. గుండా సత్యనారాయణరెడ్డి, ఏర్పుల రాములు, కాలసాని సాయికుమార్, భూక్యా లచ్చునాయక్, నండూరి శ్రీనివాసరావు, అడపా శ్రీనివాసరావు, అంబాల జయ, వరపాల రవి తదితరులు పాల్గొన్నారు.

లింగనిర్ధారణ పరీక్షలు చేయడం చట్టరీత్యా నేరం

సత్తుపల్లి టౌన్: ప్రతిజ్ఞ చేయిస్తున్న జిల్లా మహిళా సాధికారత కోఆర్డినేటర్ ఎస్‌డీ.సమ్రీన్

సత్తుపల్లిటౌన్, మార్చి 6: గర్భిణులకు లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్టరీత్యా నేరమని, ఆడపిల్లల పట్ల వివక్షత చూపించొద్దని జిల్లా మహిళా సాధికారత కోఆర్డినేటర్ ఎస్‌డీ.సమ్రీన్ అన్నారు. గురువారం సత్తుపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలోని సిమాంక్ సెంటర్‌లో 'బేటిబచావో.. బేటిపడావో' దశాబ్ది ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆడపిల్లలకు జన్మనిచ్చిన తల్లులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం లింగ నిర్ధారణ నిషేధ చట్టంపై ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో డీహెచ్ఈడబ్ల్యూ జండర్ స్పెషలిస్ట్ పీ.ప్రమీల, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమాదేవి, ఎస్ఎఫ్ఎల్ కే.సతీశ్, హెడ్‌నర్సు ఎన్.శారద, వెంకటరామమ్మ, స్టాఫ్‌నర్సులు సుజాత, లక్ష్మి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెనుబల్లిలో..

పెనుబల్లి, మార్చి 6: జిల్లా సంక్షేమ అధికారి కే.రాంగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో మహిళా సాధికారత కేంద్రం జిల్లా సమన్వయకర్త ఎస్‌డీ.సమ్రీన్, సిబ్బంది 'బేటి పడావో.. బేటి పడావో' దశాబ్ది ఉత్సవాలను కల్లూరులోని ఎస్సీ వెల్ఫేర్ గర్ల్స్ హాస్టల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వాలీబాల్, ఖోఖో పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్సీ వెల్ఫేర్ హాస్టల్ ప్రిన్సిపాల్ కనకదుర్గా, డీహెచ్ఈడబ్ల్యూ జెండర్ స్పెషలిస్ట్ పీ.ప్రమీల, ఎస్ఎఫ్ఎల్ కే.సతీశ్ పాల్గొన్నారు.

వ్యవసాయ విస్తరణాధికారులకు శిక్షణ

వైరాటౌన్, మార్చి 6: వైరా కృషి విజ్ఞాన కేంద్రంలో జిల్లాలోని వ్యవసాయ విస్తరణ అధికారులకు గురువారం శిక్షణ ఇచ్చారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన అఖిల భారత సమన్వయ పరిశోధన సంస్థ సమగ్ర వ్యవసాయ పద్ధతుల విభాగం రాజేంద్రనగర్, వ్యవసాయ పరిశోధన సంస్థ మధిర, కృషి విజ్ఞాన కేంద్రం వైరా వారు సంయుక్తంగా విస్తరణ అధికారులకు శిక్షణ ఇస్తున్నారు. కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ రవికుమార్, శాస్త్రవేత్తలు జె.రవీందర్, చైతన్య, ఫణిశ్రీ, భరత్, నాగస్వాతి, జిల్లా వ్యవసాయ విస్తరణ అధికారులు, సీనియర్ రీసెర్చ్ ఫెల్లో డాక్టర్ జి.వినయ్, యంగ్ ప్రొఫెషనల్ సాయి పాల్గొన్నారు.

రెండున్నర దశాబ్దాల పోరాట ఫలితమే

సాగర్ ఆయకట్టుకు గోదావరి జలాలు

వైరాటౌన్, మార్చి 6: ఖమ్మం జిల్లా రైతాంగం రెండున్నర దశాబ్దాల పోరాట ఫలితమే గోదావరి జలాలు సాగర్ ఆయకట్టుకు తరలింపు అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. గురువారం సీతారామ లింక్ కెనాల్‌లో గోదావరి జలాలు ప్రవావాన్ని తెలంగాణ రైతు సంఘం బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా బొంతు రాంబాబు మాట్లాడుతూ.. గోదావరి జలాలు బుధవారం రాత్రి సాగర్ ఆయకట్టు పరిధిలో పంటలకు తరలించడం అభినందనీయమన్నారు. సీతారామ లింక్ కెనాల్‌తో సత్తుపల్లి, మధిర నియోజకవర్గ పరిధిలో సాగర్ ఆయకట్టు పరిధిలో ఉన్న సాగు భూములకు ఉపయోగం అన్నారు. దొంతిబోయిన నాగేశ్వరరావు, భూక్యా లక్ష్మా, నండూరి శ్రీనివాసరావు, వేల్పుల రాములు, షేక్ జాని, వెంకటేశ్వరరావు, రాజు, బాబులాల్, మాడపాటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు సమాన హక్కులు కల్పించాలి

కొణిజర్ల, మార్చి 6: అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని చిన్నగోపతి గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ మాట్లాడుతూ.. సమాజంలో మహిళలకు సమాన హక్కులు కల్పించాలని, మహిళలకు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదగినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. ఐద్వా మండల కార్యదర్శి తాత పద్మ, మండల నాయకులు కోరేటి సరోజిని, కుమారి, రత్నం, బుర్రి నిర్మల, లింగల కుమారి తదితరులు పాల్గొన్నారు.

దంత సమస్యలపై విద్యార్థులకు అవగాహన

కొణిజర్ల, మార్చి 6: కొణిజర్ల సమత సూపర్‌జెమ్స్ స్కూల్‌లో తనికెళ్ల గ్రేస్ హాస్పిటల్ మేనేజర్ కే.రంజిత్‌రెడ్డి ఆధ్వర్యంలో వరల్డ్ డెంటిస్ట్ డే సందర్భంగా విద్యార్థులకు దంత సమస్యలు, దంత పరిశుభ్రతపై గురువారం అవగాహన కల్పించారు. విద్యార్థులు తమ ద్వారా తమ తల్లిదండ్రులకు కూడా దంత సమస్యలు, దంత సంరక్షణ గురించి తెలియజేయాలని సూచించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ కొనతం ఉమాశంకర్, ఉపాధ్యాయినులు, విద్యార్థులు డాక్టర్ అర్చనను సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

'ఎఫ్ఎల్ ఎన్ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి'

ఖమ్మం అర్బన్, మార్చి 6: ఎఫ్ఎల్ఎన్ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని డైట్ ప్రిన్సిపాల్ సామినేని సత్యనారాయణ సూచించారు. ఈ నెల 10 నుంచి 12 వరకు జరిగే 2వ తరగతి ఎఫ్ఎల్ఎన్ అసెస్‌మెంట్ సర్వేలో పాల్గొనే ఫీల్డ్ ఇన్‌స్ట్రక్టర్లకు నగరంలోని డైట్ కళాశాలలో గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఏఎంవో కేశవపట్నం రవికుమార్, డీఆర్‌పీలు ఎస్.అనిల్‌కుమార్, కే.వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జేఎన్‌టీయూ ఫలితాల్లో 'ఎస్‌బీఐటీ' ప్రతిభ

ఖమ్మం అర్బన్, మార్చి 6:జేఎన్‌టీయూ ప్రకటించిన తృతీయ సంవత్సరం ఫలితాల్లో తమ విద్యార్థులు సత్తా చాటారని ఖమ్మం నగరంలోని ఎస్‌బీఐటీ అటానమస్ కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ గురువారం తెలిపారు. డేటా సైన్స్ విద్యార్థిని ప్రియంవధ సహస్వీ 9.85 జీపీఏ సాధించిందని, మరో 12 మంది విద్యార్థులు 9 జీపీఏ పైగా సాధించారని వివరించారు. ప్రతిభచూపిన విద్యార్థులను కరస్పాండెంట్ డాక్టర్ ధాత్రి, ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్, అకడమిక్ డైరెక్టర్లు, అధ్యాపకులు అభినందించారు.

మిషన్‌భగీరథ వాటర్‌గ్రిడ్ పరిశీలన

కొణిజర్ల, మార్చి 6: మండల పరిధిలోని తనికెళ్ల గ్రామ పరిధిలోని వాటర్ గ్రిడ్ ప్లాంట్‌లో విద్యుత్ పరికరాల పనితీరును మిషన్‌భగీరథ ఖమ్మం డీఈ రామారావు గురువారం సందర్శించారు. వేసవికాలంలో తాగునీటి సమస్య ఉత్పన్నం కాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో మిషన్ భగీరథ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా అదృశ్యంపై కేసు నమోదు

మధిర (చింతకాని), మార్చి 6: మహిళా అదృశ్యంపై చింతకాని పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు ఎస్సై షేక్ నాగులు మీరా గురువారం తెలిపారు. చింతకాని గ్రామానికి చెందిన ఓ మహిళ జనవరి 15న అదృశ్యమైందని భర్త స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ధనమ్మ ఇంటి నుంచి వెళ్లేటప్పుడు ఐదేళ్ల మనవరాలు లక్ష్మిని కూడా తన వెంట తీసుకెళ్లినట్లు ఫిర్యాదులు పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బీఆర్ఎస్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

క్యాలెండర్, డైరీని ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పెనుబల్లి, మార్చి 6: బీఆర్ఎస్ క్యాలెండర్, డైరీని గురువారం పెనుబల్లిలో బీఆర్ఎస్ నాయకులు ఆవిష్కరించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కనగాల వెంకట్రావు మట్లాడుతూ నాయకులు అందుబాటులో ఉండి ప్రజల తరపున ప్రభుత్వంపై పోరాడాల్సిన బాధ్యత ఉందన్నారు. తెలంగాణకు శ్రీరామరక్ష బీఆర్ఎస్ అని, ప్రజలకు అండగా నిలిచేది కేసీఆర్ అని అన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ చెక్కినాల మోహన్ రావు, నీలాద్రి మాజీ చైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు, నాయకులు పాల్గొన్నారు.

6ఎస్‌పీఎల్‌టౌన్5ః నినాదాలు చేస్తున్న యూనియన్ నాయకులు

సింగరేణి ఓబీ ఆపరేటర్ల సమస్యలు పరిష్కరించాలి

సత్తుపల్లిటౌన్, మార్చి 6: సింగరేణి ఓబీ ఆపరేటర్ల సమస్యలను యాజమాన్యం, ప్రభుత్వం పరిష్కరించాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షుడు ఏ.వెంకన్న, ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి సీవై.పుల్లయ్య డిమాండ్ చేశారు. గురువారం సత్తుపల్లిలో టీయూసీఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. సింగరేణి ఓబీ కాంట్రాక్టు కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, ప్రతి నెల 10 లోపు వేతనాలు చెల్లించాలని, సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుci కే.రవి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ అమర్లపూడి శరత్, అశోక్, రమేశ్, రవికుమార్, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

20 నాటికి వంద శాతం పన్నులు వసూలు చేయాలి

బోనకల్లు, మార్చి 6: ఈనెల 20వ తేదీ వరకు ఇంటి పనులు వసూలు చేయాలని డీపీవో ఆశాలత సిబ్బందిని ఆదేశించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో చింతకాని, బోనకల్లు మండలాల పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. షాపులన్నింటికీ ట్రేడ్ లైసెన్స్‌లు తీసుకొని రెన్యూవల్ చేయించాలన్నారు. వేసవిలో ఎండ తీవ్రత దృష్ట్యా అన్ని గ్రామపంచాయతీల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని, ఎక్కడా నీటి కొరత లేకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ల్యాండ్ రెగ్యులేషన్ స్కీం కింద అందరికీ ఎల్ఆర్ఎస్ వెంటనే పూర్తి చేయాలని పేర్కొన్నారు. సమావేశంలో డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, ఎంపీడీవో రురావత్ రమాదేవి, ఎంపీవో వీవీఎస్.శాస్త్రీ, చింతకాని ఎంపీవో పర్వీన్‌కైసర్, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

డిగ్రీ సెమిస్టర్ ఫలితాల్లో ప్రభుత్వ కళాశాల విద్యార్థుల ప్రతిభ

ఖమ్మం కూసుమంచి (నేలకొండపల్లి), మార్చి 6: కాకతీయ యూనివర్సిటీ ఇటీవల విడుదల చేసిన డిగ్రీ 1, 3, 5 సెమిస్టర్ ఫలితాల్లో గ్రామీణ ప్రాంత విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ పరంజ్యోతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్‌జీపీఏలో ఐదవ సెమిస్టర్‌లో బీఎస్సీ లైఫ్ సైన్స్‌లో కే సాయి హితేశ్ 8.13, బి వెన్నెల 8.10, బీఏ విభాగం నుండి టీ నవ్య 7.11, బి కృష్ణవేణి 6.82, షేక్ ఉమార్ ఫరూక్ 6.32, బీకాంలో ఎం అఖిల 7.07, ఆర్ అనూష 6.56, బీఎస్సీలో భార్గవ్ 6.96 పాయింట్లు సాధించినట్లు ఆయన తెలిపారు వీరితో పాటు మరో 15మంది విద్యార్థులు వివిధ విభాగాలలో ఉత్తమ ప్రతిభ చాటారన్నారు. కళాశాల అడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ నారాయణ స్వామి, వైస్ ప్రిన్సిపల్ బీ వెంకటేశ్వరరెడ్డి, ఆధ్యాపక సిబ్బంది విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

నిత్యం నిర్బంధాల జీవితం గడిపిన రవన్న

కారేపల్లి, మార్చి 6: పేదల కోసం రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న)నిత్యం నిర్బంధాల జీవితాన్ని గడిపారని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి వై.ప్రకాశ్ అన్నారు. గురువారం మాధారంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పేదల సమస్యలపై 50 ఏండ్లు ఆజ్ఞాత జీవితం గడిపిన త్యాగజీవి అని కొనియాడారు. రవన్న 9వ వర్ధంతిని ఈ నెల 11న ఖమ్మంలో నిర్వహిస్తు సందర్భంగా సభను జయప్రదం చేయాలని కోరారు. అనంతరం సభ వాల్ పోస్టర్లను విడుదల చేశారు. కోయల శ్రీనివాస్, కావేటి నాగేశ్వరరావు, గడ్డం వెంకన్న, నరేష్, ఎర్రయ్య, ప్రసాద్ , హరీష్, నరసింహారావు, రమేష్, సురేష్ పాల్గొన్నారు.

ఇది ఉపాధ్యాయులు, అధ్యాపకుల విజయం

ఖమ్మం అర్బన్, మార్చి 6: ఖమ్మం – నల్లగొండ – వరంగల్ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీగా పింగిళి శ్రీపాల్‌రెడ్డి గెలుపు ఉపాధ్యాయులు, అధ్యాపకుల విజయమని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు యలమద్ది వెంకటేశ్వర్లు అన్నారు. శ